జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
సోమవారం 13 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన నరేందర్ గౌడ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికంటి నరేందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసారు. ఆదివారం హైదరాబాద్ లోని మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నరేందర్ గౌడ్ కు స్వీటు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ గౌడ్ వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్, బింగి శుభం తదితరులున్నారు.



## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా...

# నాయక్ వాడి అపర్ణ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నాయక్ వాడి అపర్ణ ను నియమించారు. ఈ సందర్భంగా ఎన్.నాయక్ వాడి అపర్ణ మాట్లాడారు. తనపై నమ్మకంతో తన నియామకానికి కృషిచేసిన టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ కి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు కి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజామాబాద్, జగిత్యాల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బాయ్, నగర అండ్ నుడా చైర్మన్ అధ్యక్షులు కేశవేణు, జిల్లా ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ఆదేశాలు ఇచ్చిన సక్రమంగా నిర్వర్తిస్తానని, జిల్లాలో మహిళా కాంగ్రెస్ ని పటిష్టపరిచే విధంగా కృషి చేస్తానని తెలిపారు.





## అసమానతలు లేని...

# సమాజ నిర్మాణమే ధ్యేయం




## ఆర్మూర్ లో చైన్ స్నాచింగ్

# నిందితుల అరెస్ట్



# బొర్రా హనుమాన్ యూత్ అధ్యక్షుడుగా నీలం రవి



**భీమ్ గల్ జనవరి 12 ప్రజాజ్యోతి** భీంగల్ పట్టణంలోని ఆదివారం బొదిరెగల్లి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని యూత్ సభ్యులు అన్నారు. యూత్ అధ్యక్షులుగా నీలం రవి, ఉపాధ్యాక్షుడిగా రావుట్ల హరీష్, క్యాషియర్ గా బోదిరే అరుణ్ నీ యూత్ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరుణ్, చరణ్, బీ. సుమన్, గంగం నరేష్, గంగరపు రఘు, బీ తిరుపతి, బీ నరేష్, గంగరపు చరణ్, రమేష్, పుప్పల రాము, గంగారపు శ్రీకాంత్ , చాగంటి వంశీ , కోటారి రాకేష్, తదితరులు పాల్గొన్నారు...

# ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఏర్పాటు



**భీంగల్ టౌన్, జనవరి 12 ప్రజాజ్యోతి** పట్టణంలోని బోయి గల్లీ ముదిరాజ్ సంఘ భవనంలో ఆదివారం ముదిరాజ్ ఒకటో నంబర్ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా గున్నాల బాలభగత్. అధ్యక్షుడుగా సున్నపు ఓంకార్. ఉపాధ్యక్షుడిగా మెండే క్రాంతి. క్యాషియర్ గా పొన్నాల హరీష్. సర్వ సమాజ్ సభ్యుడు గా బైండ్ల మహేష్. కోళ్ల కాడు మందుల సతీష్. ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సున్నపు మధు. డిష్ గంగాధర్. పొన్నాల మోహన్. ఆకుల సురేష్. సున్నపు దశరథ్. ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్ దాడులు.. 22 మంది అరెస్ట్




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ ఇంఛార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది జిల్లాలో ముమ్మరంగా దాడులు నిర్వహించారు. బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆఫీసర్స్ క్లబ్ లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో సీఐ అంజయ్య, సిబ్బంది దాడి చేశారు. 22 మందిని అదుపులోకి తీసుకొని, రూ. 31,200, 24 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని బోధన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే అనీషా నగర్ కాలనీలో కిరాణా షాపులో చైనా మాంజా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి, రూ. 8వేల విలువైన ఎనిమిది చైనా మాంజా బాబిన్లను స్వాధీనం చేసుకున్నారు. షాపు యాజమాని జునైద్ ఖాన్ ను అదుపులోకి తీసుకున్నారు.

# అసమానతలు లేని... సమాజ నిర్మాణమే ధ్యేయం

### - ఆరెట్టి నారాయణ ఆశయం సంస్మరణ సభలో వక్తలు







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** సాయి తీ వేత్త, ప్రజా కవి ఆరెత్తి నారాయణ 13వ సంస్మరణ సభను ఈ రోజు మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో తెలంగాణ ప్రజా సంస్కృతిక వేదిక , ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ముందుగా ఆరెట్టి నారాయణ చిత్రపటానికి వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో సి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ ఆరెట్టి నారాయణ కవిగా ,కళాకారుడిగా, సాహితివేత్తగా, సిద్ధాంత అవగాహనతో అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం ధ్యేయంగా చివరి వరకు ప్రయత్నించారని అన్నారు ప్రముఖ కవి బి ఎన్ బి, ఆరట్టి రోహిణి మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లాలో అనేక మంది ప్రజా కవులను, సాహితివేత్తలను తయారు చేసి ప్రజలను చైతన్య పరచటంలో ఆరెట్టి నారాయణ విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శిల్ప లింగం మాట్లాడుతూ నారాయణ జీవితం ఒక తెరిచిన పుస్తకం లాగా ఉంది అని, మాక్సిజం సిద్ధాంతం కోసం విశేష కృషి చేశారని తెలిపారు. అనేక సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి సరళమైన భాషలో విషయాన్ని తెలిపే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రామ్మోహన్రావు సిఐటియు నాయకులు కటారి రాములు, నల్వాల నరసయ్య, కృష్ణ మహిళా సంఘం నాయకులు లావణ్య, అనసూయమ్మ కళాకారులు సుదర్శన్ , నర్సారెడ్డి, చంద్రశేఖర్, రవి, గాయకురాలు విజయ, స్వయం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# యువత వివేకానంద జీవనాన్ని అధ్యయనం చేయాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** స్వామి వివేకానంద జీవనాన్ని, సాహిత్యాన్ని నేటి యువత అధ్యయనం చేయాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో ఆయన స్వామిజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని తెలిపారు. స్వామిజీ స్వరూపమే ఒక సందేశమని,ఆయన ఆహార్యం,మాట,శరీరం,జ్ఞానం, వినయం, నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని అడుగులు వేయాలని జగన్ కోరారు. స్వామిజీ యువతకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి పుస్తకాలు, ప్రసంగాలు చేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు పెండెం రాజు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్,న్యాయవాదులు ఆశా నారాయణ, పడిగెల వెంకటేష్ విఘ్నేష్ ,పులి జైపాల్, అరేటి నారాయణ, రణదీశ్,సుజీత్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**స్వామీజీ కి నివాళులు...** నిజామాబాద్ నగరంలోని గాజుల పెట్ లో గల స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బార్ అసోసియేషన్ కార్యవర్గం



# వైద్యులను మోసగించిన వ్యక్తి అరెస్ట్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బ్యాంకుల్లో తీసుకున్న లోన్లను సెటిల్మెంట్ చేస్తానని చెప్పి వైద్యులకు టోకరా వేసిన ఓ ఘరానా మోస గాడిని నగర పోలీసులు అరెస్ట్ చేశారు. ఎన్హెచ్వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కుత్బులాపూర్కు చెందిన బంగారు అప్పారావు (30) సింగరేణిలో కార్మికుడిగా చేస్తున్నాడు. ఈ క్రమంలో నగరానికి చెందిన ఓ వైద్యుడి బ్యాంకు లోన్ సెటిల్మెంట్ చేయిస్తానని నమ్మించి రూ. 15 లక్షలు తీసుకున్నాడు. అలాగే కోరుట్లకు చెందిన మరో వైద్యుడి వద్ద సైతం ఇలాగే నమ్మించి రూ. 60 లక్షలు, మోర్తాడ్ కి చెందిన డాక్టర్ వద్ద రూ. 12 లక్షలు తీసుకుని మోసం చేశాడు. ఈ మేరకు ఫిర్యాదులు అందడంతో కేసు నమోదు చేసుకుని అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుడు గతంలోనూ లోన్ సెటిల్మెంట్ల పేరిట చాలామందిని మోసం చేసినట్లు వెల్లడించారు.



## జీజీహెచ్ ఘటనలపై

# ప్రభుత్వం స్పందించాలి




### కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో తరచూ జరుగుతున్న వివాదాస్పద ఘటనలపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ జీజీహెచ్ లో తరచూ వివదాస్పద ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం నుండి, జిల్లా అధికారుల నుండి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. శుక్రవారం రోజు రెంజల్ మండలం కల్యాపూర్ గ్రామానికి చెందిన మహిళా తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే, చేర్పించుకోవడానికి సిబ్బంది నిరాకరించడం, సిటీ స్కాన్ సిబ్బంది లేకపోవడం, ఎమ్మెల్యే కలగజేసుకుంటే గాని ఆసుపత్రి సిబ్బంది స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. సోషల్ మీడియాలో ఆసుపత్రి సిబ్బంది వైఖరిపై విమర్శలు వెల్లువెత్తుతున్నా, ఏమాత్రం పట్టించుకోని జీజీహెచ్ సూపరింటెండ్ గారు నిన్న శనివారం రోజున చ కార్యాలయాన్ని పుట్టినరోజు వేడుకలకు వేదికగా ర్చుకోవడం, వైద్యులు, సిబ్బంది సైతం పేషెంట్లను వదిలి శుభాకాంక్షలు చెప్పడానికి పోటీలు పడడం సరికాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు చికిత్స పక్కనపెట్టి , కనీసం ప్రవేశం దొరకడం లేదని ఆరోపించారు. కనీసం స్ట్రెచర్లు అందుబాటులో లేవని, సిటీ స్కాన్ ఆపరేటర్లు సరిపడా లేకపోవడం, ఎమ్మారై యంత్రం లేకపోవడం వల్ల పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల, మూత్రశాలలు అత్యంత దుర్గంధ పూరితమయ్యాయన్నారు. పేషెంట్లకు నాశిరకం భోజనం పెడుతున్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రిలో నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనలపై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వీటిపై సమగ్ర దర్యాప్తు జరపాలని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ గార్లకు పార్టీగా ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిపై జిల్లా ప్రజా ప్రతినిధులు సీరియస్ గా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ గారు వెంటనే సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నగర నాయకులు వి.గోదావరి, కే. సంధ్యారాణి, కే.గణేష్, ఎం.సాయిబాబా, నర్సక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## హిందూ ధర్మ గొప్పతనాన్ని చాటిన..

# మహెూన్నత వ్యక్తి వివేకానందుడు

### - ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివ కుమార్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివ కుమార్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ యువజన దినోత్సవం(స్వామి వివేకానంద జయంతి) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి శాస్త్రీయమైందన్నారు. అంతకుముందు నాందేవ్వాడలో పథ సంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంఘ చాలక్ డాక్టర్ కాపర్తి గురు చరణం, నగర కార్యవాహ అరుగుల సత్యం, మధుకర్ షిండే, మాచర్ల సాయి కిరణ్ గౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మూర్ లో చైన్ స్నాచింగ్

# నిందితుల అరెస్ట్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసులలో నిందితులను అరెస్టు చేసినట్లు ఆర్మూర్ ఏ సి పి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. నేరానికి పాల్పడిన వారిలో ఆర్మూర్ పట్టణానికి చెందిన ఇద్దరు నిందితులతో పాటు ఒక మైనర్ బాలుడు ఉన్నారు. ఆదివారం ఆర్మూర్ పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శనివారం సాయంత్రం ఆర్మూర్ పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర నేరస్తులను పట్టుకున్నామన్నారు. వారిని విచారించగా చేసిన నేరం ఒప్పుకున్నట్లు చెప్పారు. నిందితుల వద్ద నుండి మొత్తం 7.5 తులాల బంగారంతో పాటు హెూండా యాక్టివా స్కూటీ స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసును చేదించిన పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## భోగ భాగ్యాలనిచ్చే బొమ్మల కొలువు



సంక్రాంతి అనగానే గుర్తొచ్చే ప్రధాన వేడుక బొమ్మల కొలువు. దీనిని భోగి నాడు ప్రారంభించి కనుమ పండుగ రోజు వరకు కొనసాగిస్తారు. బొమ్మల కొలువుని మూడు, అయిదు, తొమ్మిది మెట్ల వారీగా పేర్చడం తెలుగువారి సంప్రదాయం. ఓ పద్ధతి ప్రకారం మెట్ల మీద బొమ్మలను అందంగా అమరుస్తారు. మొదటి మెట్టు మీద చిన్న ఇళ్లు, గుడులు, గోపురాలు, పొలాలు, రకరకాల చెట్లు, పూల తీగలు లాంటి ప్రకృతి సంబంధిత బొమ్మలు పేరుస్తారు. రెండో మెట్టు మీద శంఖం, చేప, తాబేలు, నత్త, పీత, ఇతర జలచరాల బొమ్మలు పెడతారు. మూడు, నాలుగు మెట్ల మీద చిన్న క్రిమి కీటకాల బొమ్మలు, చీమలు, తుమ్మెదలు, తేనెటీగల బొమ్మలు అమరుస్తారు. అయిదో మెట్టు మీద రకరకాల పక్షులు, జంతువుల బొమ్మలను కనువిందుగా పెడతారు.

ఆరో మెట్టు మీద మనుషుల బొమ్మలు, ఏడో మెట్టుమీద మహనీయుల బొమ్మలు పెడతారుఎనిమిదో మెట్టుమీద అష్ట దిక్పాలకులు, నవ గ్రహాల నాయకులు, పంచభూతాల బొమ్మలు పేరుస్తారు. తొమ్మిదో మెట్టు మీద త్రిమూర్తులు అంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల బొమ్మలతోపాటు సరస్వతి, లక్ష్మి, పార్వతి బొమ్మలను పెడతారు.

వినాయకుడు, కుమారస్వామితో ఉన్న శివ పార్వతుల బొమ్మ.... చిన్న బాబుని ఎత్తుకున్న తల్లి, ఆవు దూడ, పంచాంగం చదువుతున్న బ్రాహ్మణుడు, పెద్ద ముత్తైదువ, పచారీ కొట్టు కోమటి బొమ్మలను తప్పనిసరిగా బొమ్మల కొలువులో ఉంచుతారు. కాల క్రమంలో మట్టి బొమ్మలు, స్వాతంత్ర్య సమరయోధుల బొమ్మలు, వాహనాల బొమ్మలు, బార్బీ బొమ్మలు, పింగాణీ బొమ్మలు కూడా ఈ కొలువులో చోటు సంపాదించుకున్నాయి. ఏటా ఓ కొత్త బొమ్మను తప్పనిసరిగా కొని కొలువులో పెడతారు. బొమ్మల కొలువు పెట్టిన తరవాత చుట్టు పక్కల ఉండే మహిళలందరిని పేరంటానికి పిలుస్తారు. బొమ్మలకు ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తారు. బొమ్మల కొలువు చూడడానికి వచ్చిన ముత్తైదువలను పసుపు, కుంకుమ, తాంబూలంతో సత్కరించి గోదాదేవి బొమ్మనిచ్చి పంపుతారు. బొమ్మల కొలువు పెట్టిన ఇల్లు భోగభాగ్యాలతో వర్థిల్లుతుందని ఒక నమ్మకం.

కొన్ని ప్రాంతాల్లో రాజు, రాణి, పెళ్లి కూతురు, పెళ్లి కొడుకు, మేళతాళాలు, పెళ్లితంతు బొమ్మలు పెట్టి బొమ్మల పెళ్లి చేసే వేడుక కూడా ఉంది.

**బొమ్మల పెట్టె**

బొమ్మల కొలువులో పెట్టే బొమ్మలను జాగ్రత్తగా దాచడానికి ఓ చెక్క పెట్టె ఉంటుంది. బొమ్మలన్నింటినీ కాగితాలు లేదా సన్నని బట్టలో చుట్టి ఈ పెట్టెలో పెడతారు. దీనిని ఎవరూ ముట్టుకోకుండా ఇంట్లో అటక మీద భద్ర పరుస్తారు. బొమ్మల కొలువు పెట్టే రోజున ఈ పెట్టెను జాగ్రత్తగా కింది దించుతారు. ఇంట్లోని పురుషులు అంటే తాత, తండ్రి, పినతండ్రి కలిసి పెట్టెకు పూజ చేసి హారతి ఇస్తారు. పిల్లల చేత చప్పట్లు కొట్టిస్తూ ఆనందోత్సాహాల మధ్య పెట్టె తెరుస్తారు. ఇది భోగినాడు జరిగే అద్భుతమైన వేడుక.